క్లుప్తంగా

గద్దర్ వర్ధంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: ప్రజాయుద్ధ నౌక విప్లవకారుడు గద్దర్ ప్రథమ వర్ధంతిని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ భవనంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడారు. గద్దర్ తన పాటల ద్వారా ప్రజలకు చైతన్యవంతులను చేశారన్నారు. అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, నాయకులు కామ్‌రాజ్ వాగ్మరే, మీర్జా జీలానిబేగ్, ఎండీ జునైద్, రాజువర్ధన్, దిలీప్ మోరే, సత్యానంద్, జితేందర్, అతిష్‌కుమార్, ఉత్తమ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కై లాస్‌నగర్: జిల్లా కేంద్రంలోని ప్రజాసేవ భవన్‌లో మంగళవారం గద్దర్ వర్ధంతని నిర్వహించారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మలిదశ ఉద్యమానికి గద్దర్ ఒక ఆయువు పట్టులాంటి వారని కొనియాడారు. నాయకులు పాల్గొన్నారు.

సుష్మా స్వరాజ్ వర్ధంతి

ఆదిలాబాద్: రాష్ట్ర ఏర్పాటుకు కీలకపాత్ర పోషించిన సుష్మా స్వరాజ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ వర్ధంతిని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు దినేష్ మటోలియా, శ్రీనివాస్, సంతోష్, ఆకుల ప్రవీణ్, ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే మంచి భవిష్యత్

తాంసి: విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని డీఐఈవో రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. విద్యార్థులు, అధ్యాపకుల హాజరును పరిశీలించారు. తరగతి గదులతో పాటు ల్యాబ్‌కు వెళ్లి విద్యార్థులతో మాట్లాడా రు. ప్రణాళిక ప్రకారం చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధ్యాపకులకు సూచించారు. వారి వెంట ప్రిన్సిపాల్ సుదర్శన్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

పాత నేరస్తులకు కౌన్సెలింగ్

ఇంద్రవెల్లి: పాత నేరస్తులు నేరచరిత్రను విడనాడాలని ఉట్నూర్ సీఐ మొగిలి అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పాత నేరస్తులకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పాత నేరస్తులు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా జీవనం సాగించాలని సూచించారు. వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘాపెడతామని, నేరాలకు పాల్పడితే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై సునీల్ తదితరులు ఉన్నారు.

వీధి కుక్కల బెడద నియంత్రణకు చర్యలు

కై లాస్‌నగర్: పట్టణంలో వీధి కుక్కల బెడద నియంత్రణకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. కలెక్టర్ ఆదేశాలతో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి బి.కిషన్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌లతో కలిసి బంగారిగూడలోని యానిమాల్ కేర్ సెంటర్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. కమిషనర్ మాట్లాడుతూ శునకాలకు స్టెరిలైజేషన్ ఆపరేషన్‌కు పరికరాలు, మెడిసిన్‌తోపాటు ప్రైవేట్ పశువైద్యుడిని నియమించుకోవాలన్నారు. అన్ని వసతులను సిద్ధం చేశాక వారం రోజుల్లోనే ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్, పశు వైద్యులు సురేష్ ఉన్నారు.

'బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి'

ఇచ్చోడ: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని దక్షిణ మధ్య రైల్వేబోర్డు సభ్యుడు, బీజేపీ నాయకుడు జీవీ రమణ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ గోడం నగేశ్ ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై పలు తీర్మానం చేశారు. సమావేశంలో మండల అధ్యక్షుడు నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బాబారావు, భీంరెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు సూర్యకాంత్ గిత్తె పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నేరడిగొండ: మండలంలోని రాజురా గ్రామానికి చెందిన దయరాజ్‌కు రూ.60వేలు, బుగ్గారానికి చెందిన జి.నగేశ్‌కు రూ.42వేల మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ చైర్మన్ తిరుమల్ గౌడ్, సురేందర్, భీంరావ్, ఆకాశ్ పాల్గొన్నారు.

ఘనంగా జయశంకర్ జయంతి


నేరడిగొండ: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే


ప్రభుత్వ సంజయ్‌గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో..

- నివాళులర్పించిన నాయకులు, ప్రజాప్రతినిధులు


జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు


కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..


నార్నూర్ మండలంలోని జాంఢా బాలికల ఆశ్రమ పాఠశాలలో ..

ఆదిలాబాద్/కై లాస్‌నగర్/ఆదిలాబాద్‌టౌన్/జైనథ్/ఆదిలాబాద్‌రూరల్/నార్నూర్/ఇచ్చోడ/ఇంద్రవెల్లి/నేరడిగొండ/తాంసి/ఉట్నూర్‌రూరల్/బోథ్: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని జిల్లావ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ వేర్వేరుగా జిల్లాకేంద్రంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు అయన చేసిన సేవలు కొనియాడారు.

- స్థానిక ఎన్టీఆర్‌చౌక్‌లో గల ఆయన విగ్రహానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి పాల్గొన్నారు.
- జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ మావల మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.
- నేరడిగొండ మండలంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ప్రీతంరెడ్డి, తిరుమల్ గౌడ్, నారాయణరెడ్డి, నానక్‌సింగ్ పాల్గొన్నారు.
- ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఐటీడీఏ ఏపీవో వసంత్‌రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ రాథోడ్ భీంరావు, ఐటీడీఏ మేనేజర్ లింగు, డీపీవో ప్రవీణ్ పాల్గొన్నారు.
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మండల అధ్యక్షుడు ఖయ్యూం పాల్గొన్నారు.


ఇంద్రవెల్లి: గ్రంథాలయంలో..


ఆదిలాబాద్‌టౌన్: కోలిపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..


జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తూ..


కైలాస్‌నగర్: నివాళులర్పిస్తున్న కంది శ్రీనివాసరెడ్డి


జైనథ్ మండల పరిషత్ కార్యాలయంలో..


తాంసిలో..


ఐటీడీఏ కార్యాలయంలో..


ఆదిలాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న పోలీసులు


ఇచ్చోడ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


బోథ్: మార్కెట్ కమిటీ కార్యాలయంలో..

ప్రజలందరికీ ఉచిత వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్: ప్రజలందరికీ ప్రభుత్వం ఉచిత వైద్యం అందించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆస్పత్రుల్లో చికిత్సల కోసం రూ.లక్షలు బిల్లు అయితే సీఎంఆర్ఎఫ్‌లో కేవలం రూ. 60 వేలు గరిష్టంగా అందిస్తోందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పరిమితి పెంచామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఈ విషయమై అసెంబ్లీలో ప్రస్తావించానని తెలిపారు. కౌన్సిలర్ ఉష్కం రఘుపతి, బీజేపీ నాయకులు లాలామున్న, సునందరెడ్డి, మహేందర్, రాందాస్ ఉన్నారు.


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

'పథకాలకు డబ్బులు అడిగితే చెప్పండి'

కైలాస్‌నగర్: సంక్షేమ పథకాల లబ్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైన డబ్బులు అడిగితే నేరుగా తనకు చెప్పాలని, ఎవరికి ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ఆదిలాబాద్ అర్బన్, మావల మండలాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కమిషనర్ ఖమర్ అహ్మద్, ఆర్ఐ యజువేందర్ రెడ్డి, ఆర్‌ఓ జాదవ్ కృష్ణ, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి కృషి

ఆదిలాబాద్: రాజకీయాలకతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 170 కాలనీలో మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ఖమ ర్ అహ్మద్‌తో కలిసి పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విడతల వారీగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కౌన్సిలర్ పవన్ నాయక్, వార్డుల కౌన్సిలర్లు ప్రవీణ్, కృష్ణ యాదవ్, నాయకులు స్వామిరెడ్డి, అడెల్లు, రత్నాకర్‌రెడ్డి, గోపి ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

బేల: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటి కాంగ్రెస్ జెండా ఎగరాలని కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మశాల (బి) గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ తాజా మాజీ వైస్ ఎంపీపీ బండి సుజాత సుదర్శన్‌తోపాటు మసాల(బి), ఏకోరి, హేటి, బాది, తెలంగ్ రావు గూడ, తలాయిగూడ, మోహన్ రావు గూడ, పాలయితండా గ్రామాల నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు మొత్తం 200 మంది కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మశాల(బి) గ్రామంలో డబుల్ బెడ్రూం సమస్యను జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంతోష్, మండల అధ్యక్షుడు ఫైజల్లా ఖాన్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, బేల సహకార సంఘం మాజీ చైర్మన్ మినక సుధాం రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వామన్ వాంఖడే, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి పాల్గొన్నారు.


మాజీ వైస్ ఎంపీపీ బండి సుజాత సుదర్శన్‌కు కండువా కప్పుతున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిక

కై లాస్‌నగర్: ఆదిలాబాద్‌లోని 3వ వార్డు మాజీ కౌన్సిలర్, మున్నూరుకాపు మహిళా సంఘం అధ్యక్షురాలు దేశెట్టి పద్మావతి ప్రకాశ్‌తోపాటు పలువురు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి వారికి పార్టీ కండువాలు సాదరంగా ఆహ్వానించారు.

సంక్షిప్త వార్తలు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నేరడిగొండ: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీఎంహెచ్‌ఓ మనోహర్ అన్నారు. స్థానిక పీహెచ్‌సీని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వ్యాధులు ప్రబలకుండా ప్రతిరోజు గ్రామాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్యాధికారి సద్దాం ఉన్నారు.

వైద్యుల బదిలీ నిలిపివేయాలి

ఎదులాపురం: రిమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు సుమలత, వనజ శ్యాంప్రసాద్‌ల బదిలీని వెంటనే నిలిపివేయాలని తుడుందెబ రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షుడు గోడం గణేశ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సదరు వైద్యులను అకారణంగా బదిలీ చేయడం సరికాదన్నారు. మనోజ్, రేణుకాబాయి, ఇందిర, అశోక్, వరుణ్, లలిత, గంబీర్, భుజంగ్‌రావు, తులసీరాం, నాగోరావు, రామారావు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు

ఆదిలాబాద్‌టౌన్: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మావల ఏఈ జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సుభాష్‌నగర్‌లో టీఅండ్‌డీ నిధులతో 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. కాలనీవాసులు పాల్గొన్నారు.

రక్తదానం

బోథ్: పొచ్చెర గ్రామానికి చెందిన యువకుడు జిల్లెడి శ్రీధర్ మంగళవారం రక్తదానం చేశాడు. నిర్మల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఒకరికి అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించగా, గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

మర్లపెల్లిలో వైద్య శిబిరం

బోథ్: మర్లపెల్లి గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు నవీన్‌రెడ్డి పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

జగదాంబ దేవి ఆలయంలో పూజలు

నేరడిగొండ: మండలంలోని తన స్వగ్రామం రాజురాలో గల జగదాంబ దేవి ఆలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పూజలు చేశారు. అనంత రం గ్రామంలో నూతనంగా నిర్మించిన పాఠశా ల భవనాన్ని సందర్శించారు. పాఠశాల ఆవరణలో బోరు నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ప్లేట్లు అందజేత

బోథ్: తన జన్మదినం సందర్భంగా సొనాలకు చెందిన పడిగెల నాగరాజు మంగళవారం విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. మహదుగూడ, నాగుగూడ, పార్డి(బి), టివిటి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్లేట్లను అందించారు.

బాధ్యతగా మొక్కలు నాటాలి

బోథ్: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, సంరక్షించాలని ఎంపీడీవో జీవన్‌రెడ్డి అన్నారు. దన్నూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

పరామర్శ

జైనథ్: మండలంలోని ఖాప్రి గ్రామంలోని పలువురు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి మంగళవారం పరామర్శించారు. ప్రమాదవశాత్తు కాలు విరిగి ఇంటి వద్దనే ఉంటున్న లింగారెడ్డిని పరామర్శించారు.

మూఢ నమ్మకాలను వీడాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయతను నమ్మాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికత వైపు అడుగులు వేయాలని సూచించారు. నాయకులు అశోక్, అరుణ్, సురేష్, రవి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

తలమడుగు: మండలంలోని ఖోడద్, ఉండం, సుంకిడి, లింగి, కోత్తూర్, కుచులపూర్, తలమడుగు, బరంపూర్ పాఠశాలల విద్యార్థులకు యాద శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బాబు, సభ్యులు జీవన్ కుమార్, సమీర్, ఎంఈవో నారాయణ, హెచ్ఎంలు కృష్ణకుమారి, వెంకట్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ఇచ్చోడ: మండలంలోని దుబార్‌పేట్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పుస్తకాలు పంపిణీ చేశారు. సంఘం డైరెక్టర్ కాత్లె శ్రీధర్, గ్రామ కార్యదర్శి గంగారం దత్తు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవానికి రావాలని ఆహ్వానం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ కేబీ ప్రాంగణంలోని పీఎంఆర్సీ సమావేశ మందిరంలో ఈనెల 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవం ఆహ్వానపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యేతో కరపత్రాలను విడుదల చేశారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

ఇచ్చోడ: మండల కేంద్రంలోని రెండు వరుసల రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, మండల కార్యదర్శి కల్లెపెల్లి గంగయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ రోడ్డు పనులు పూర్తయ్యేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవ చూపాలన్నారు. డోంగ్రే, సంజీవ్, మారుతి, నైతం బాపురావ్, సిడాం దేవ్రరావ్ ఉన్నారు.

ఏజీపీకి సన్మానం

బోథ్: బోథ్ జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా నియమితులైన పంద్రం శంకర్ ను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ మంగళవారం సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, న్యాయవాదులు విజయకుమార్, జమీర్ ఖాన్, రాములు, అబ్రార్, చంటి, లింబాజీ పాల్గొన్నారు

బోథ్: ఇటీవల విశిష్ట ఉపాధ్యాయ పురస్కార అవార్డు పొందిన కనుగుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చిలుక సతీశ్‌ను వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు, మంగళవారం సన్మానించారు. నోడల్ అధికారి పోశెట్టి, హెచ్ఎం రాకేశ్ కుమార్ పాల్గొన్నారు.

'భట్టి' పర్యటనను అడ్డుకుంటాం

ఆదిలాబాద్‌టౌన్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా పర్యటనను అడ్డుకుంటామని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో జిల్లాకు విశ్వ విద్యాలయం మంజూరు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని పేర్కొన్నారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం

గుడిహత్నూర్: కేరళ రాష్ట్రం వయనాడ్‌లో వరద సహాయ చర్యల్లో పాల్గొన్న మండలంలోని లింగాపూర్‌కు చెందిన ఆర్మీ జవాన్ మోహితే సురేష్‌ని స్థానిక రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు సత్యరాజ్ మంగళవారం సన్మానించారు. వరద బాధితులను కాపాడిన సురేశ్‌ని గ్రామస్తులు అభినందించారు.

వయనాడ్ బాధితులకు విరాళం

బోథ్: వయనాడ్ బాధితుల కోసం సొనాలలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు విరాళం అందించారు. రూ.7921 నగదును మంగళవారం వయనాడ్ సహాయనిధికి పంపించారు.

నాణ్యమైన వస్తు సేవలు పొందాలి

ఎదులాపురం: నాణ్యమైన వస్తు సేవలు పొందడం వినియోగదారులు హక్కు అని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య జిల్లా ప్రతినిధి సంతోష్‌కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనంతరం సమైక్య బోథ్ డివిజన్ కన్వీనర్‌గా గుడిహత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన నర్సయ్యను నియమిస్తున్నట్లు ప్రకటించారు.

ఇంటింటా ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలి

కైలాస్‌నగర్: భూగర్భ జలాలు పెంపొందించేలా ప్రతీ ఇంటింటా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మంగళవారం పట్టణంలోని మంచినీటి ట్యాంకులను శుభ్రం చేశారు. కమిషనర్ ఖమర్ అహ్మద్‌తో కలిసి ఆయన పర్యవేక్షించారు. డీఈ తిరుపతి, కౌన్సిలర్ వెనుగంటి ప్రకాశ్ ఉన్నారు.

జైనథ్: పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ పేర్కొన్నారు. దీపాయిగూడలో కళాకారులు మంగళవారం కళాజాత ప్రదర్శన ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకం, బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మండల ప్రత్యేకాధికారి సాంబశివరావ్, తహసీల్దార్ శ్యాంసుందర్, పంచాయతీ కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్, అధికారులతో కలిసి మంగళవారం మావల మండలం వాఘాపూర్‌లో పిచ్చిమొక్కలను తొలగించారు.

ఇంద్రవెల్లి: స్వచ్ఛగ్రామాలుగా మార్చాలని జెడ్పీ సీఈవో కలీందిని అన్నారు. కేస్లాపూర్‌లో గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. మంచినీటి పథకాల్లో క్లోరింగ్ చేయించారు. అంగన్‌వాడీ, ప్రాథమిక, ఆశ్రమ బాలికల పాఠశాలల పరిసరాలను పరిశీలించారు. ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో సుమీర్‌హైమద్, మాజీ సర్పంచ్ మెస్రం రేణుకనాగ్‌నాథ్ ఉన్నారు.

నేరడిగొండ: పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేక అధికారి రవీందర్ అన్నారు. మంగళవారం బొందిడిలో మురుగు కాల్వలను శుభ్రం చేయించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీఓ లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని కుమురంభీం భవనంలో ఈనెల 13న నిర్వహించనున్న ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) 7వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ దుర్గం కళావతి కోరారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో మంగళవారం మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. గంగమ్మ, తారాబాయి, లక్ష్మి పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఇచ్చోడ: 30 ఏళ్ల కల నెరవేరందని, వర్గీకరణతో మాదిగలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుభాశ్ అన్నారు. అడేగామ(కే)లో మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని అన్నాబావుసాఠె స్మారక జెండా వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న ముత్నూర్‌కు చెందిన కాంబ్లే బాలాజీని సన్మానించారు.

కాలువ నిర్మించాలని రాస్తారోకో

ఇచ్చోడ: కాలువ నిర్మాణంతోపాటు రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సాయంత్రం మండలంలోని అడేగామ(కే) వద్ద గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గత 18 ఏళ్ల క్రితం చెరువు నిర్మించారని తెలిపారు. ఇప్పటికి కాలువ నిర్మించకపోవడంతో అడేగామ(కే), అడేగామ(బి), కోకస్‌మన్నూర్ మూడు గ్రామాల రైతుల పంటలకు సాగు నీరందడం లేదన్నారు. అడేగామ(కే) మీదుగా ఆరేళ్ల క్రితం అంతర్రాష్ట్ర రహదారి నిర్మించారని, గ్రామంలో రోడ్డు పనులు మధ్యలో వదిలేశారన్నారు. దీంతో వాహనదారులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారికి ఇరువైపులా ఇంటి యజమానులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. కాగా, రాస్తారోకోతో గంటపాటు వాహనాలు నిలిచిపోయాయి. పిప్రిలో బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం ఉన్నందున ఈ గ్రామం మీదుగా పిప్రికి వెళ్లే అధికారులు సైతం రాస్తారోకోతో ఇక్కడే ఉండిపోయారు. ఈ సమస్యను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తామని పోలీసుల హామీతో గ్రామస్తులు ఆందోళనను విరమింపచేశారు. రాంచందర్ రెడ్డి, మల్లేశ్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి, రవీందర్‌సింగ్ పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు